

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 — 8 పేజీలు

మేలు చేసి ఉంటే ఓటు వేయండి :ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసి ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు. గురువారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అమ్మవారి శాలలో పూజలు నిర్వహించారు. రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాల యంలో పూజలు చేసి ఎన్నికల ప్రచార శంఖాం ావాన్ని పూరించారు. రామేశ్వరంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం వసంతపేట, వన్‌టౌన్ వరకు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. రామేశ్వరం నాలుగు రోడ్ల కూడలిలో ఎంపీ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికు గజమాలతో వైసీపీ శ్రేణులు సత్కరించారు. జరగనున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జగన్‌ను ఇంటికి పంపేందుకు

ప్రజలు సిద్ధం

టీడీపీ రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ పాలనకు చరమ గీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ దేశంలో అత్యంత ధనవంతుడు కావాలన్నా లక్ష్యం తో జగన్ పాలన చేశాడన్నారు. జగన్ జైలు లో ఉన్నప్పుడు పక్కా ప్రణాళిక చేసుకొని బయటికి వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం నుంచి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మరిచాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ దొంగల -7లో

సచివాలయంలో కొరవడిన పాలన

సిబ్బంది లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

విశాలాంధ్ర- కడప: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామాల్లో సుపరిపాలన అదే విధంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఇబ్బంది రాకుండా రాష్ట్ర బడ్జెట్ లోటుగా ఉన్న చెప్పిన వాగ్దాన ప్రకారం గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు. సచివాలయంలో ప్రతి ఒక్క పని జరిగే విధంగా సచివాలయ ఉద్యోగస్తులను ఏర్పాటు చేశారు. గ్రామ గ్రామాన ప్రతి 50 గృహాలకు సమస్యల పరిష్కారం కోసం వాలంటరీ వ్యవస్థ తీసుకొచ్చారు. సిద్ధవటం మండలం మాధవరం గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగస్తుల లేక ఖాళీగా కుర్చీలు దర్శనమిచ్చాయి. గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో మొత్తం11 మంది సచివాలయ ఉద్యోగస్తులు ఉన్నారని 8 మంది హాజరయ్యారని అందులో ఒక వ్యక్తి డిప్యూటేషన్ పద్ధతిలో వేరే గ్రామ సచివాలయంలో ఒక ఉద్యోగి ఉన్నాడని ఒక వ్యక్తి మెడికల్ లీవ్ లో ఉన్నారని మహిళా పోలీసు సెలవు పెట్టారని ఉన్న సిబ్బంది ఫీల్డ్ వర్క్ వెళ్లారని గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య ఎప్పుడూ చెప్పే విధంగా పాతపాటే మీడియాకు తెలియజేశారు. గ్రామ సచివాల యంలో ఉద్యోగస్తులు ఏ ఫీల్డ్ కి వెళ్తారో తెలీదు. ఎన్ని గంటలకు విధులకు వస్తారో తెలియని పరిస్థితి. సాయంత్రం -7లో

ఎన్నికల నిర్వహణలో..

నోడల్ అధికారుల పాత్ర కీలకం

- విధులను బాధ్యతగా నిర్వర్తించాలి
- ఫిబ్రవరి 25 తరువాత నోటిఫికేషన్ రావచ్చు: కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : 2024 సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ఎన్నికలను సజావుగా -2లో

జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీని నిరసిస్తూ

డిప్యూటీ సీఎం అంజాద్ బాష

ఇల్లు ముట్టడికి యత్నం

- ర్యాలీగా బయలుదేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు, పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా కడప నగరంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాష ఇంటి ముట్టడికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమదు యాదవ్ తదితర యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నేతలతో కలసి నినాదాలు చేస్తూ ర్యాలీగా -2లో

వైసీపీ పాలనలోనే బీసీలకు పదోన్నతులు

ఆత్మీయ సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు సర్పంచ్ నుండి రాజ్యసభ వరకు పోదోన్నతులు కల్పించిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీలో మైదుకూరు నియోజికవర్గంలోని ఐదు మండలాల యాదవ సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిధులుగా ఎంపీ అవినాష్‌రెడ్డితో పాటు, వైకాపా జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిలు హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళన సభకు భారీగా యాదవ సోదరులకు ప్రత్యేకంగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రత్యేకంగా ఆహ్వానించి అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ వైకాపా బీసీలు అభివృద్ధి కావాలని, ఎక్కువ ప్రాధాన్యత కల్పించిన ఏకైక ప్రభుత్వం అన్నారు. గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు పదవులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రిది అని, గత ప్రభుత్వం బీసీలను అణగదొక్కుతూ వచ్చిందని తెలిపారు. జరగబోవు ఎన్నికలలో బీసీలంతా ఐకమత్యంతో కలిసి మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ నుండి దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి కూడ బీసీల పట్ల ప్రత్యేకమైన ప్రేమ చూపిస్తూ పదవులు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి యాదవ సామాజిక వర్గానికి పెద్ద పదవులు కల్పించారని ఎమ్మెల్సీ పదవిని రమేష్‌యాదవ్‌కు, రాజ్యసభ సభ్యులుగా ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌లకు పదవులు కల్పించారని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ నా సొంత మండలం అయిన బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని రేకుటకుంట గ్రామంలో జన్మించి తనను వైఎస్ కుటుంబం గుర్తించి రాజకీయ భిక్ష పెట్టి ఎమ్మెల్సీ పదవి కల్పించిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. ఎప్పటికి వైఎస్ కుటుంబానికి రుణపడి ఉంటానని, తన రాజకీయ జీవితం ఎంపీ అవినాష్ రెడ్డి వెంటనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకలరత్నకుమార్ యాదవ్, యాదవసంఘం జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్యయాదవ్, ఎంపీపీ లక్ష్మయ్యయాదవ్, స్థానిక మండల ఉపాధ్యక్షురాలు భర్త రాజానాయుడు, సర్పంచ్ భర్త సురేష్‌బాబు, సోమిరెడ్డిపల్లె సహకరబ్యాంక్ చైర్మెన్ సుబ్బారెడ్డి, మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రెడ్డి, మన్యం శంకర్‌రెడ్డితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాదవ సంఘం పెద్దలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల బలోపేతానికి సహకరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జోన్-4 ఆర్‌జేడీ గా పదోన్నతి పొందిన వై.రాఘవ రెడ్డికి, వైఎస్ఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణిగా పదోన్నతిపై బాధ్యతలు చేపట్టిన ఎం. అనురాధకి రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అయ్యూబ్ , రాష్ట్ర డైరీ కమిటీ చైర్మన్ అబ్దుల్ హకీమ్ సాహెబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్‌లు ఘనంగా సత్కరించి, ఉర్దూ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అయ్యూబ్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉర్దూ విద్యా సంస్థల పరిరక్షణ, స్థాపనకు, విద్యార్థుల సర్వతోమఖాభివృద్ధికి,ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి "రూట" సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి జిలానీ బాషా, రాష్ట్ర డైరీ కమిటీ కో చైర్మన్ సయ్యద్ సిరాజుద్దిన్, కడప జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథరెడ్డి, నగర శాఖ కార్యదర్శి హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎర్రగుంట్లలో టీడీపీ భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నేడు (శుక్రవారం) ఎర్రగుంట్ల పట్టణంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి సారధ్యంలో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరుగనుంది. పట్టణం లోని దొండపాడు రస్తా, శ్రీరాములు పేట ప్రాంతాలలో శ్రేణులతో కలిసి భూపేష్ పర్యటించనున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రజలందరి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇస్తూ పార్టీ ప్రకటించిన ముందస్తు మేనిపెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించడంతో పాటు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఈ సందర్భంగా భూపేష్ ఎండగట్టనున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుంటూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలోని నిత్యావసర వస్తువుల ధరలు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలోని నిత్యావసర వస్తువుల ధరలకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయనున్నారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించనున్నారు. ఇందుకు సంబంధించి కార్యక్రమ ఏర్పాట్లను ఆయా ప్రాంతాల శ్రేణులు పర్యవేక్షిస్తున్నారు. భూపేష్‌తో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో కార్యకర్తలు, నాయకులు, టీడీపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పార్టీ వర్గాలు పిలుపునిచ్చాయి.

పేదల గుడిసెలను తొలగించడం తగదు: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేలు : మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్న భూకబ్జాదారులను వదిలి పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడం రెవెన్యూ అధికారులకు తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖరు అధికారులను విమర్శిం చారు. గురువారం నాడు గోపవరం మండల రెవెన్యూ కార్యాలయం నందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1557 సర్వే నెంబర్లు 500 మంది పేదలు గుడిసెలు వేసుకుని ఉంటే కంటగింపు కలిగిన రెవెన్యూ అధికారులు నిర్దాక్షంగా పేదల గుడిసెలను కూల దొయడం దుర్మార్గమైన చర్యఅని పేర్కొన్నాడు. గుడిసెలు వేసుకుం టున్న పేదలకు అండగా నిలిచిన సిపిఐ నాయకులు పెంచలయ్య ఖాదర్బాషాలను అరెస్టు చేపించడం అన్యాయమని అన్నారు. మండ లంలో భూ కబ్జాదారులు యదేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమిం చుకుంటే వారి జోలికి పోకుండా ముడుపులు తీసుకుని కబ్జాదారు లకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పై కలెక్టర్ చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశాడు. ఎక్కడైతే పేదలు గుడిసెలు వేసుకుని కాపురాలు ఉన్నారో అక్కడనే వారికి పట్టాలు ఇచ్చి పక్కా బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ బద్వేలు మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ నాయకులు పెంచలయ్య నరసింహులు 200 మంది పేదలు పాల్గొన్నారు.

నవరత్నాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాలలల్లో వెలుగులు నింపాయని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన వైసీపీ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన వైసీపీ ప్రభుత్వ పాలనలో సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఇందులో నవరత్నాల పథకాలకు ప్రత్యేక విశిష్టత లభించిందన్నారు. అన్ని రకాల పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందని తెలిపారు. వచ్చే ఎన్నికలల్లో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. వైసీపీ ప్రభుత్వ పథకాలు రాష్ట్రానికే వన్నె తెచ్చాయని వెల్లడించారు. ఆసరా, చేయూత, జగనన్న తోడు తదితర పథకాలను ప్రజలు ఎన్నటికీ మరువలేర న్నారు. రైతాంగానికి జగన్ అందించిన చేయూత దేశంలో మరే ముఖ్యమంత్రి అందివ్వలేదని, అది ఒక జగన్‌కే సాధ్యమైందన్నారు. ఇక వాలంటీర్, సచివాల య వ్యవస్థ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఈ నెల 18వ తేదీన జరిగే సిద్ధం బహిరంగ సభకు ప్రతి కార్యకర్త సిద్దంకావాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలం నుంచి కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి సిద్దం సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్లు, వైసపీ నాయకులు, కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు, డైరెక్టర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఓబులవారిపల్లి : ఈనెల 16వ తేదీన జరగబోయే గ్రామీణ భారత బందులో మండల వ్యాప్తంగా ఈ బంధు ప్రభావం కనిపించేలా జయప్రదం చేయాలని గ్రామీణ కష్టజీవులు ఇబ్బందుల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. కందిపప్పు వదులుకొని నిత్యావసర సరుకులు డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ రైతుకు ఎరువు రేట్లు పెంపు గిట్టుబాటు ధర లేదు. రైతులను నిర్లక్ష్యం చేస్తున్న ఈ పార్టీలను రాబోయే ఎలక్షన్లలో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని వారు తెలిపారు. చేతకాని ప్రభుత్వాలకు గ్రామీణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఈ పార్టీలకు లేవని వారు విమర్శించారు. 16వ తేదీన జరగబోవు గ్రామీణ భారత్ బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

.. నోడల్ అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాలను సమర్ధవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. త్వరలో వచ్చే సాధారణ ఎన్నికలను ఎలాంటి అవాంతరాలు లేకుండా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి ఆయా అంశాలలో నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందని బాధ్యతాయుతంగా విధులను నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. అధికారులందరూ ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలకు అనుగుణంగా 2024 శాసనసభ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా కేటాయించబడిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు.అలాగే అధికారులందరూ ఎన్నికల సమయంలో సందర్భానుసారం నిర్వర్తించాల్సిన విధులు, చేపట్టాల్సిన పనులు, ప్రక్రియలకు సంబంధించి ఎన్నికల సంఘం ద్వారా జారీ చేయబడిన మాన్యువల్లు, హ్యాండ్‌బుక్‌లు మరియు సర్క్యులర్‌లను క్షుణ్ణంగా చదివి అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎన్నికల నియమాలు మరియు విధానాలతో ఇప్పటి నుంచే తమను తాము సన్నద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన బుక్‌లెట్‌లను ఈసిఐ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి ఇబ్బంది లేకుండా మరియు నిష్పక్షపాతంగా చేయడానికి నియోజకవర్గ ఈఆర్‌ఓలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని కోరారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని మరియు ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్య తీసుకోబడుతుందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనిచేసే ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్వో సత్యనారాయణ రావు, నియోజకవర్గ ఈఆర్వోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

.. ఇల్లు ముట్టడికి యత్నం

(మొదటి పేజీ తరువాయి) బయలుదేరారు. గోకుల్ లాడ్జ్ సర్కిల్ వద్ద పోలీసులు మోహరించి నేతలను అడ్డుకొని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 2.30లక్షల ఉద్యోగుల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరోద్యోగులని నిలువునా మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత రాష్ట్రంలో ప్రశ్నర్ధకంగా మారిందన్నారు. ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న జగన్ రెడ్డి కొన్ని పోస్టులో మాత్రమే దగా డీఎస్సీ విడుదల చేయడాని యూత్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందన్నారు. కమీషన్ల కక్కుర్తితో 5 ఏళ్లుగా 17 లక్షల కోట్లు పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్ర మెడలు వంచి సాధిస్తామన్న ప్రత్యేక హోదా ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పరిశ్రమలు వస్తాయని నిరోద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ, సందీప్, సుశీల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌర్య శీలం, బట్టు శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్లు ప్రొద్దుటూరు వంశీ యాదవ్, జమ్మలమడుగు సునీల్, బద్వేలు మహబూబ్ బాషా, మైదుకూరు మల్లికార్జున్ రెడ్డి, పులివెందుల కొమ్మది శ్రీ సాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో ఎమ్మెల్యే రవిరెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : మండలం రామాపురం పుణ్యక్షేత్రంలో గుండం వారి వివాహ వేడుకలకు ఎమ్మెల్యే పి.రవి రెడ్డి హాజరయ్యారు. కొండయ్య పల్లె గ్రామానికి చెందిన గుండం వెంకట్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పి.రవి రెడ్డి. స్థానిక నాయకులు గురువారం మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్‌సి పుల్లారెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంగవరం రామసుబ్బారెడ్డి. మాజీ జెడ్పిటిసి మస్తానయ్య పాచికలపాడు విజయేంద్ర దాసరి సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు రక్తదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాలలోని రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ఆర్‌సి) కోఆర్డినేటర్ పివి రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో కళాశాలకు చెందిన సుమారు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా 20 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవికుమార్ రక్తదాన ఆవశ్యకత, అవసరాన్ని గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ జి.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవకు రక్తదానం ద్వారా తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులతో పాటు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఓబులవారిపల్లి : చిన్నఓరంపాడు పంచాయతీలో వైఎస్ఆర్సిపి నాయకులు ముక్కా రమేష్ రెడ్డి, ఎంపీటీసీ గోగాడ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 19 లక్షల రూపాయల వ్యయంతో త్యాగరాజు కాలనీ భద్రావతి నగర్ అయ్యల రాజు పల్లి బీసీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చొప్ప గంగిరెడ్డి, ఎంపీటీసీ కొత్త నరసింహులు, సర్పంచ్ ఆళ్ల ఈశ్వరయ్య, ఎక్స్ ఎంపీపీ రామకృష్ణయ్య, వార్డు నెంబర్ సుబ్బరాయుడు, దిలీప్ కుమార్ రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, సుబ్బన్న, డాక్టర్ ఉపేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలం తాసిల్దారుగా ఏ శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తిరుపతి జిల్లా నుంచి రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గురువారం రామపురం తాసిల్దారుగా బాధ్యత లు స్వీకరించారు. రామాపురం తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దారుగా పనిచేస్తున్న అరవింద్ కిషోర్ మళ్లీ ఆయన స్థానంలో డిప్యూటీ తాసిల్దారుగా ఆయన స్థానంలో కొనసాగుతున్నారు.

రేపటి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 17వ తేదిన రామేశ్వరం దేవాలయం దగ్గర నుంచి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తానని టీడీపీ రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్‌నాయుడు పేర్కొన్నారు. గురు వారం అన్నాక్యాంటీన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి టిడిపిని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాచమల్లుకు టికెట్ ఇస్తుందో లేదో ఆయన పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వద్దని ఇస్తే ఓడిపోతారని ఆ పార్టీ నాయకులే బహిరం గంగా చెబుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు ఓటమి ఖాయం అన్నారు. ప్రొద్దుటూరును అభివృద్ధి చేశామని చెబుతున్న వైకాపా నాయకులు ప్రొద్దుటూరులో కనీసం 40జగనన్నా ఇళ్లులు కూడ పూర్తిచేయలేదని తెలిపారు. ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, జనసైనికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

విశ్వకర్మ యోజన పథకంలో జాప్యాన్ని కలెక్టర్‌కు వివరించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన విశ్వ కర్మ యోజన పథకం అమలులో జాప్యాన్ని గురించి బీజేపీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా పరిషత్ సీఈఓతో మాట్లాడి పథకం అమలులో నిర్లక్ష్యం వహించకుండా అమలుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ పథకం అమలుకు కావాల్సిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను విరివిగా ఏర్పాటుచేయాలని కలెక్టర్ పరిశ్రమల మేనేజర్ జయలక్ష్మికి ఆదేశించారు. ధరఖాస్తుదారులందరికి ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిధిలో ట్రైనింగ్ కొరకు అదనంగా సెంటర్ల ఏర్పాటు చేయాలని గొర్రె శ్రీనివాసులు కోరారు. త్వరలోనే కేంద్రాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, లక్ష్మిదేవి, సుబ్రమణ్యం, జిల్లా కార్యలయ కార్యదర్శి జీవీస్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-కడప: రాజ్యసభ అభ్యర్థిత్వానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ రాజ్యసభ అభ్యర్థి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు మేడా రఘునాథ రెడ్డి ని సిద్దవటం మండల వైసీపీ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి యేకుల రాజేశ్వరి రెడ్డి, సిద్దవటం ఉపమండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, మేకల చంద్ర ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు

విశాలాంధ్ర -కడప : గురువారం నాడు ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ ఉండే విద్యార్థులతో సమావేశమై జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యకు మించిన ధనము మరొకటి లేదని అదే విధంగా సమాజం మరింత పురోగతి చెందాలన్న కుటుంబాలలో పేదరి కం పోవాలన్నా కుటుంబాలలో సఖ్యత ఉండాలన్న చదువు ఒకటే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం తోటి ఆశయం తోటి అనుకున్న స్థానం కోసం పోటీపడి ప్రయత్నం చేయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అదే విధంగా పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటన గురించి పేదరికం గురించి మరియు మీ తల్లిదండ్రుల గురించి చదవాలని వారు పడే కష్టాలను ఇబ్బందులను గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో రాణించాలంటే చదువు పైన మనసు ,దృష్టి నిమగ్నమై మన మనస్సును మన మైండ్ ను అదుపులో ఉంచుకొని మన మనస్సు పరధ్యానం కాకుండా చేయవలసిన విషయాల పైన దృష్టి పెట్టి విజయం సాధించాలన్నారు అదేవిధంగా కోపాలను అదుపులో పెట్టుకొని సున్నితమైన మనస్తత్వాన్ని విడనాలని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ఆత్మవిశ్వాసం తోటి ధైర్య సాహసాల తోటి ప్రయత్నం చేయాలని ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేముల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు డిమాండ్ చేశారు. వేములలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలోని అన్ని గ్రామాల రైతులు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న నువ్వులు, మినుములు వంటి పంటలు ఐదుశాతం కూడా చేతికందే పరిస్థితిలేదన్నారు. కనీసం పంటకు వెచ్చించిన పెట్టుబడి, కూలీల ఖర్చులు కూడా రాలేదన్నారు. ఎన్నో ఆశలు నింపుకుని పూలసాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో అల్లాడుతున్నా రన్నారు. ఇలాంటి స్థితిలో కరువును గుర్తించేందుకు అధికార యంత్రాంగానికి ఆలోచన రాకపోవడం దురదృష్టకర మన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పు కునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కరువు పరిస్థితులు కన్పించలేదా అని ప్రశ్నించారు. గత ఏడాది ఈ దపా సాగు చేసిన పంటల దిగుబడి పూర్తిస్థాయిలో అందకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువుకోరల్లో చిక్కి శల్యమైన రైతులను కాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ దిశగా అధికారపార్టీ నాయకులు, అధికార యంత్రాంగం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలోవేముల మండల సీపీఐ కార్యదర్శి చాంద్‌బాషా, కూటెద్దుల రవీంద్రారెడ్డి, పి కొండారెడ్డి, రఘునాథరెడ్డి, గంగయ్య, అంకిరెడ్డిలు పాల్గొన్నారు.

21న మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర- కడప : సిద్దవటం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఉమా మహేశ్వర్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలం లోని ప్రజా ప్రతినిధులు హాజరవ్వాలన్నారు. సంబం దిత శాఖల అధికారులు ప్రగతి నివేదికతో రావాలని కోరారు.

రాణిబాయి గంగమ్మతల్లి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకులకుంట గ్రామ పంచాయతీలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ రాణి బాయి గంగమ్మ తల్లి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ మహోత్సవానికి ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు చేతుల మీదుగా నూతన దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రఘుమిరెడ్డి సహాయ సహకారాల తో జరిగిందని అన్నారు. ఈ ప్రాంతానికి రమేష్‌యాదవ్ రుణపడి ఉండటం తన గ్రామాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని, ఆలయ నిర్మాణానికి అందరు సహాయ సహకారాలతో ఆలయాన్ని పూర్తి చేస్తాడని ఒక మంచి నాయకుడు ఈ ప్రాంతంలో జన్మించడం అభినంద నీ యం అన్నారు. మీ వాడిగా మీ ప్రాంత వాసిగా ఆయ నకు రుణపడి ఉండాల న్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆయనపై చూపించే ప్రేమ రేపు జరగబోయే ఎన్నికల్లో ఆయనకు అండదండలు ఉండాలని సీజీఎఫ్ నిధులతో ఆలయ నిర్మాణం పనులు ప్రారంభిం చడం అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజికవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, జిల్లా దేవదా య శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి వారి సిబ్బంది, జడ్పీటీసీ రామ గోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మాలే పాటి సుబ్బారావు, రాజా నాయుడు, సోమిరెడ్డిపల్లె సహ కార పరపతి సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, సహ కార పరసతి సంఘం మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర -కమలాపురం : కమలాపురం మండలంలోని కొండాయపల్లి గ్రామానికి చెందిన గుండం వెంకట్ రెడ్డి కుమారుడు గుండం మైసూరా రెడ్డి వివాహం రామాపురం పుణ్యక్షేత్రంలో ఏర్పాట్లు నిర్వహించారు. నియోజకవర్గంలోని విఎన్ పల్లె మండలం మద్దిపల్లె గ్రామానికి చెందిన వరికుటి సుధాకర్ రెడ్డి కుమారుడు శ్యాం కుమార్ రెడ్డి, నాగ జ్యోత్స్నల వివాహం అనిమేల గ్రామం సంగమేశ్వర స్వామి వారి దేవస్థానం వివాహ వేడుకలకు డాక్టర్ కాశీభట్ల సాయినాథ్ శర్మ హాజరై ఈ సందర్భంగా నూతన వధూవరులు నూతన వివాహ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.

క్షత్రియ భవన నిర్మాణ కార్యక్రమంలో హేమనవర్మ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బాలాజీ జిల్లా కేంద్రం తిరుపతిలో గురువారం ఉదయం రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ బలరామరాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్రీయ క్షత్రియ భవన నిర్మాణ పూజ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలానికి చెందిన వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రాష్ట్రీయ క్షత్రియ భవన నిర్మాణంలో క్షత్రియులు భేదాభిప్రాయాలు లేకుండా ఏకతాటిపై అందరం కలిసి సమన్వయంతో పనిచేసి అన్ని హంగులతో కూడిన రాష్ట్రీయ క్షత్రియ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కృషి చేద్దామన్నారు. భవన నిర్మాణ పూజ కార్యక్రమంలో అతిరథ మహారథులు గోకరాజు రంగరాజు, రేవా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శ్యామరాజు, టిటిడి బోర్డు మెంబర్ గాదిరాజు సుబ్బరాజు, సిద్దార్ధ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఛైర్మన్ డాక్టర్ అశోక్ రాజు, రాయలసీమ ఏజెన్సీస్ అధినేత సుదర్శన్ రాజు, ట్రెజరర్ నాగరాజు, భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ సత్యనారాయణరాజు, రాష్ట్రీయ క్షత్రియ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీనివాసరాజు, సత్యవేడు వైసిపి ఇంచార్జీ బీరేంద్రవర్మ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RAJAMPETA MUNICIPALITY
e-procurement Tender Notice

S.No.	e-procurement Notice No.	Number of Works	Estimate Contract Value(in Lakhs)
1.	47/GF/DEE/AE/2023-24 to 50/GF/DEE/AE/2023-24	4	28.30

Bid document download Start Date : 16.02.2024, 10.00AM
Bid document download end date : 24-02-2024, 3.00PM
Last date of receipt of Tender : 24-02-2024, 3.30PM
Furter details can be seen @ e-procurement Market place in https://tender.apeprocurement.gov.in/ contact No.:9989051971

Sd/- Commissioner, Rajampeta Municipality

మానవత్వంలో దైవత్వాన్ని చూపించింది కృష్ణావతారం

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: మానవత్వంలో దైవత్వాన్ని చూపించింది కృష్ణావతారమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని వరిగ రహదారి మార్గంలో శ్రీదేవకీ దేవి యశోద కృష్ణాలయ నిర్మాణ భూమి పూజలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యుగయుగాలుగా శ్రీకృష్ణ డి తత్వం, జీవితం మానవ జీవితాన్ని విశేషంగా ప్రభా వితం చేస్తోం దన్నారు. కష్టాలను, భయాలను, విఘ్నాలను తొలగించి విజయపథంలో శ్రీకృష్ణ నామం నడిపిస్తుం దన్నారు. శాంతి, పురోగతితో ప్రజలు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షిం చారు. ట్రస్టు వ్యవస్థాపకులు పదిలం మహేష్ కుమార్ యాదవ్,భక్తులు, దాతలుసమిష్టిగా ఈ ఆలయాన్ని నిర్మించతపెట్టడం అభినందనీయమన్నారు. ఈకార్యక్ర మంలో రాయచోటి ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, నెల్లూరు ఆనందయ్య కరోనా మందు సృష్టికర్త ఆనందయ్య, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ బాలయ్య, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, చెన్నూరు ఎంపిపి పీర్ల సురేష్,కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జానం రవీంద్ర యాదవ్, రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,కె పిఆర్ కన్ స్ట్రక్షన్ కనపర్తి చెన్నారెడ్డి, జిల్లావిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సగినాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఫౌండేషన్స్ స్కూల్స్‌ను గుర్తిస్తాం

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రవ్యాప్తంగా మోడల్ ఫౌండే షన్ స్కూల్ లను గుర్తిస్తున్నట్లు కేంద్ర పథం ప్రోగ్రామ్ అసోసియేట్ అధికారి సూరిబాబు గురువారం తెలిపారు. రాయచోటి పరిధిలోని గున్నికుంట్ల సెక్టార్ లో చౌటపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని మోడల్ ఫౌండేషన్ స్కూల్ గా గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 పాఠశాలల ను గుర్తిస్తున్నట్లు తెలియ జేశారు. ప్రాథమిక పాఠశాల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో మోడల్ ఫౌండేషన్ స్కూల్ ల ద్వారా ప్రీస్కూల్ పిల్లలకు అదనపు వసతులను కల్పించి మోడల్ ఫౌండేషన్ స్కూల్ గా ఏర్పాటు చేసేందుకు గుర్తిస్తున్నట్లు తెలియ జేశారు. సంబేపల్లి మండలంలో చౌటపల్లి రాయచోటి అర్బన్ పరిధిలో మరొకటి గుర్తించినట్లు టీం సభ్యులు తెలియజేశారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను గుర్తిస్తున్నట్లు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డిస్టిక్ కో ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, ఏ ఏ ఎం ఓ షమీరుల్ల ,చౌటపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హాజం, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి వర్కర్ జయమ్మ ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 18 వ తేదీ ఆదివారం ఉచిత మెగా షుగర్ వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ యం.పుల్లారెడ్డి తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడునని తెలిపారు.మండల కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ 11 వ సంవత్సరానికి వెళ్తున్న సందర్భంగా ఈ క్యాంపు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వందేళ్ల మాసాపేట చరిత్రలోనే మహా ఘట్టం!

ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ కె. సురేష్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాసాపేట ప్రజలకు శాశ్విత ఇంటి పట్టాలను పంపిణీ చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అని.. ఈ ఘటన కడప చరిత్రలోనే.. మహా ఘట్టం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని మాసాపేట లో ఏర్పాటు చేసిన సభలో 556 మంది మాసాపేట నివాసితులకు "ఇంటి పట్టాలు" పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబులతో పాటు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పులి సునీల్, వైసీపీ సీనియర్ నేత అఫ్జల్‌ఖాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వంద ఏళ్లుగా ఇంటి పట్టాలు పొందలేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న మాసాపేట వాసులకు శాశ్విత ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా వుందన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలందరి సంక్షేమాన్ని కోరుతూ.. వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. వంద ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారారని కానీ.. కడప పట్టనంలోని మాసాపేట నివాసితులకు ఎవరూ కూడా శాశ్విత నివాసాలను ఇంటిపట్టాలను అందివ్వలేక పోయారన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బందిగా విధులు నిర్వర్తించే అనేక కుటుంబాలు కొన్నేళ్లుగా సొంత ఇంటి హక్కులేక జీవనం సాగిస్తున్నారని.. ఆ కుటుంబాలకు ఇన్ని రోజులకు శాశ్విత గృహనివాస పట్టాలు అందడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చూపిన చొరవే అన్నారు. పేద ప్రజలకు, దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి పేదల సొంతింటి కల సాకారం కోసం నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా లక్షలాది మంది ప్రజలకు ఇంటి స్థలాలతో పాటు, ఇళ్లను నిర్మిస్తున్నారన్నారు. కడప నగర పరిధిలో మొదటి విడతలో 20,787 మంది పేద మహిళలకు, రెండవ విడతలో 922 మందికి, మూడవ విడత 498 మందికి, నాల్గవ విడతలో 720 మందికి ఇంటి పట్టాల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిం దన్నారు. చాలావరకు ఇల్లు పూర్తి చేసుకుని నివాసాలు కూడా ఉండగా.. మరికొందరు వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి.. ప్రస్తుతం మాసాపేట ప్రజలకు శాశ్విత ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చిగురుపాటి నాగమణి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి త్యాగరాజు, ఎస్సీ సెల్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బక్కా శ్యామ్, వైసిపి సీనియర్ నాయకులు, వివిధ కార్పొరేటర్లు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందంగా తయారైందని మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మెన్ డాక్టర్. నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేసారు. గురు వారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరాభవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సమర్ధవంతంగా అమలు చేసిన పథకాలకే పేర్లు మార్చి జగన్ ప్రచారం చేసుకుం టున్నారని తులసిరెడ్డి అన్నారు.జగన్ "నామకరణాల స్పెషలిస్టు" అని తులసిరెడ్డి ఎద్దేవా చేసారు. పావు కోడికి ముప్పావు మసాలా అన్నట్లు పనికంటే ప్రచార ఖర్చు ఎక్కువ అన్నారు.జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరు తో ప్రజలకు ఇచ్చింది గోరంత కాగా ధరలు పెంచి ప్రజల నుంచి లాక్కున్నది కొండంత అన్నారు. 8 సార్లు కరెంటు చార్జీలు, 3 సార్లు ఆర్.టి.సి. చార్జీలు పెంచింది. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. కర్ణాటక, తమిళనాడు తదితర పొరుగు రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 6,7 రూపాయలు ఎక్కువగా ఉన్నాయని, బాదుడే బాదుడని, తమ పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తానని ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ చెప్పారు. కానీ ప్రస్తుతం పెట్రోలు ధర లీటరుకు ఆంధ్రప్రదేశ్ లో కర్ణాటక కంటే రూ. 10.42 పైసలు తమిళనాడు కంటే రూ. 9.20 పైసలు, ఒడిస్సా కంటే రూ. 9.20 పైసలుబీ పుదుచ్చేరి కంటే రూ. 15-59 పైసలు ఎక్కువ.అదేవిధంగా లీటరు డీజిల్ ధర ఆంధ్రప్రదేశ్లో కర్ణాటక కంటే 12 రూపాయలు తమిళనాడు కంటే 6 రూపాయలు ఒడిస్సా కంటే రూ. 5.39 పైసలుబీ పుదుచ్చేరి కంటే రూ. 13.35 పైసలు ఎక్కువ. ప్రస్తుతం పెట్రో ధరలు దేశంలో ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధికం. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 56 నెలల కాలంలో లక్ష నలభై వేల కోట్లు రూపాయల అదనపు భారం ప్రజలపై పడింది. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లుంది జగన్ ప్రభుత్వ వైఖరి. సంక్షేమ రాజ్యం కాదు, సంక్షోభ రాజ్యం అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, ఎర్రగుంట్ల మండల అధ్యక్షులు యేసయ్య, గౌరీ దేవి,నాగరత్న , బి.సంతోషమ్మ పేర్లపాటి విష్ణు, హరి ప్రసాద్, రఫీక్ ఖాన్, బాలం సుబ్బరాయుడు, ఉత్తన్న, నరసింహారెడ్డి, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జననేత జనార్ధన్‌రెడ్డి మృతి బాధాకరం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నిత్యం ప్రజల కోసమే తన జీవి తాన్ని అంకితం చేసి ప్రజల కోస మే వివాహం చేసుకో కుండా ప్రజలే నా దేవుళ్లు అహర్నిశలు ప్రజల కోసం బతుకుతూ సేవ చేస్తున్న వ్యక్తి జననేత జనార్ధన్‌రెడ్డి మృతి చెందడం బాధాకరమని రాజంపేట నియోజకవర్గం స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ అన్నారు. గురువారం ఆయన హైదరా బాద్‌లోని యశోదర ఆసుపత్రిలో లివర్ సమస్యతో గత నెల రోజులుగా చికిత్స చేసుకుం టున్నారు. అయితే గురువారం ఆయన తుదిశ్వాస విడవడంతో తన చిర కాల మిత్రుడుని కోల్పోవడం బాధాకరమని ఎస్వి రమణ అన్నారు. గడ్డం జనార్ధన్‌రెడ్డి చిన్నతనం నుంచి రాజకీయ లక్షణాలు, నాయకత్వ లక్షణాలు ఉన్నాయని మంచికి మారుపేరు నిజాయితీ గల వ్యక్తి. ఇలాంటి వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరమని ఎస్వి రమణ అన్నారు. పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవ చేసే వ్యక్తి అని అందరూ తనవాళ్లే అనుకొని అభిమానంతో తన వద్దకు వచ్చే వారికి ఆప్యాయంగా చేతనైన సాయం చేసిన వ్యక్తి గడ్డం జనార్ధన్‌రెడ్డి అని ఎస్వి రమణ అన్నారు. అతనికి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జోన్-4 పరిధిలో 2వ జాబితా ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర -కడప : జోన్-4 పరిధిలో 2వ జాబితాలో 28 మంది ఎంఎల్ హెచ్ పి ఉద్యోగాలకు కౌన్సెలింగ్ జరుగుతుంది. ఈ కౌన్సెలింగ్ శుక్రవారం నాడు కడప నగరంలోని పాత రిమ్స్ లోని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరుగుతుందని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి తెలిపారు. వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ 28 మంది ఎంఎల్ హెచ్ పి ఉద్యోగాలకు కౌన్సిలింగ్ శుక్రవారం నాడు జరుగుతుందని పేర్కొన్నారు.ఎంపిక ప్రక్రియ పూర్తి కావడంతో శుక్రవారం వీరికి పోస్టింగుల కోసం కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఎంపికైన అభ్యర్థులు వారికి సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకురావాలని అధికారులు తెలిపారు.ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్థవంతంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి 'భూపేష్'ను గెలిపిద్దాం

ఆడబిడ్డ నిధి కింద రూ.1500లు -తల్లికి వందనం ద్వారా రూ.15వేలు

ఇన్‌ఛార్జి భూపేష్ సతీమణి జ్యోతమ్మ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ పరిధి లోని ముద్దనూరు మండలం ఓబులాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్ర మం జరిగింది. నియోజక వర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతమ్మ పాల్గొని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన పథకా లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు అందుతుందన్నారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి కుటుంబంలో బడికి వెళ్లే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేల వంతున ఎంత మంది పిల్లలు పాఠశాలకు వెళితే అంతమందికి అందుతుందన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కలుగుతుం దన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జరగబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడుని ఎమ్మెల్యేగా తన భర్త భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. భూపేష్ గెలవడం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రాజారెడ్డి, నరేంద్రనాథ్‌రెడ్డి, జయసింహారెడ్డి, విష్ణు, గడ్డం శంకర్, పవన్, గంగరాజు, పాల్గొన్నారు.

నేడు గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక చర్యలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వంలో తలపెట్టిన గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గురు వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగు మందుల ధరలు కూలీల ఖర్చు అమాంతం పెరిగి పోవడం వల్ల పెట్టుబడుల భారం భారీగా పెరిగింది అన్నారు. పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధరలు లేకపోవడం, అతివృష్టి అనావృష్టితో వరుస నష్టాలతో తల్లడిల్లిపోతున్న రైతులు చేసిన అప్పులు తీర్చలేక అవమానభారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నా రు. ఎన్నికల ముందు మోడీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, లాభసాటిగా మారుస్తానని నమ్మబ లకి అందలమెక్కగానే వాగ్దానాలకు తిలోదకాల చ్చారన్నారు. ఢిల్లీ కేంద్రంగా చేసుకొని రైతాంగం ఏడాది పాటు ఆందోళన అనంతరం సాగు చట్టాలను రద్దు చేసిన మోడీ సర్కార్ కనీస మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని రైతులు శాంతియుతంగా ఆందోళన చేసేందుకు ఢిల్లీకి చేరుకోకుండా సరి హద్దుల వద్ద ముల్లకం చలు, ఇనుపకంచ, సిమెంటు కంచెలు అడ్డం కట్టించి రైతులను అడ్డుకోవాలని చేసే ప్రయత్నం లో రైతులపై లాటి చార్జీలు, వాష్ప వాయు గోళాల ప్రయోగం వంటి దుశ్చర్యలు రైతు ఉద్యమాన్ని ఆపలేక పోయాయన్నారు. నూటికి 60 శాతం పైగా వ్యవసా యంపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ ప్రజలకు వ్యవసా యాన్ని దూరం చేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. సాగు చట్టాల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. రైతులు కార్మికులు సాగిస్తున్న పోరాటంలో భాగంగా నేడు తలపెట్టిన గ్రామీణ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్ర ంమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిరామయ్య, పి.చంద్రశేఖర్, ఎంవి సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, జి.వేణుగోపాల్, కేసీబాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే రైతులకు న్యాయం

విశాలాంధ్ర-కాశినాయన : రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు అలాగే సుప్రీంకోర్టు ఎలక్ట్రోల్ బాండ్లు రద్దు చేయడం జరిగింది. ఎలక్ట్రోల్ బాండ్లతో బిజెపి ప్రభుత్వం కోట్ల రూపాయల పారిశ్రామికవేత్తల సొమ్మును ప్రజలకు పంచిపెట్టి ఓట్లు సంపాదిస్తున్నారన్నారు దేశంలో 16వ తేదీ జరగబోయే రైతుబంధుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆదేశాను సారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రైతుబంధుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందన్నారు. అలాగే ఎమ్మెస్ స్వామినాద్ కమిటీ సిఫారసును అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది ఈ పది సంవత్సరాల రాక్షస పాలనలో మహిళలకు భద్రత లేదు రైతులకు భరోసా లేదు యువతకు ఉద్యోగం లేదు ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం,దేశం బాగుంటుంది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌డి విజయ జ్యోతి పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిబంధనలను పాటించని పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకు సమీపంలో త్రాగునీరు మరుగు దొడ్లు గాలి ప్రధమ చికిత్స కిట్టు తోపాటు అత్యవసర సమయం లో వినియోగదారులకు ఫోన్ సౌకర్యం కల్పించాలని దానితో పాటు పెట్రోల్ డీజిల్ నాణ్యతను తెలుసుకునేందుకు అవసర మైన ఫిల్టర్ పేపర్లను కొలమానం తదితర ఇతర ఏర్పాట్లను ప్రతి పెట్రోల్ బంకులు పాటించాల్సి ఉంది కానీ నియోజకవర్గ వ్యాపితంగా ఏ ఒక్క పెట్రోల్ బంకులో కూడా నిబంధనలు పాటించలేదని ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్లకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు రామంజులు నాగేష్ , నరసింహులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు దుద్యాల అనితదీప్తి పేర్కొన్నారు. గురువారం సిఎం రాచపల్లి, కె.వి.ఆర్.ఆర్ పురంలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో గురువారం జరిగిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు.ఇంటింటికి వెళ్లి మహిళలను, ఇంటి యజమానులను ఆప్యాయంగా పలకరించి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రకటించిన అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రాలు అందజేసి స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు. తెలుగుదేశంపార్టీని ఆదరించాలని స్థానికులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు గాలి ఇస్తుందన్నారు. అరాచక వైసిపి పాలన అంత మొందించాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామానికి వెళ్ళిన స్థానిక ప్రజలు తెలుగుదేశంపార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఆరాచక వైసిపికి ఇవే చివరి ఎన్నికలు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుద్యాల జయచంద్ర,మద్దిన గిరినాయుడు, వెంకటయ్య, మణి, మందా నాగేశ్వరరావు, మిట్టవీధి మధు, నగిరిపాటి సంతోష్, జగదీష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-మదనపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం మారుమూల గ్రామమైన నల్లగొండ లో పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెగా పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి 195 ఆవులు, 285 గొర్రెలు, మేకలు ను రైతులు తీసుకు రాగా వారిని పశు వైద్యులు పరీక్షలు నిర్వహించడం తో పాటు వైద్య చికిత్సలు అందజేయడం జరిగింది. అలాగే రైతులు కు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది.పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ లయన్ హసన్ సాహెబ్ మరియు పశువుల ఆసుపత్రి సిబ్బంది ఈ క్యాంపు లో పాల్గొని వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ క్యాంపు కు స్థానిక ప్రభుత్వ పశువైద్యులు సహకారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ గ్రామీణ పాడి రైతులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందన్నారు. గ్రామీణ రైతుల ఆర్థిక పరిపుష్టికి ప్రధాన ఆర్థిక వనరులు పాడి పశువులే అన్నారు. అవి ఆరోగ్యం గా వున్నప్పుడు మాత్రమే పాడి రైతులు సంతోషం గా ఉంటారని పేర్కొన్నారు. ఈ క్రమం లోనే తరచుగా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ రైతాంగానికి అండగా నిలవడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం లో జీవిఎస్‌టి సభ్యుడు లయన్ మహేష్, పశు వైద్యులు, సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జీవన విధానంపై పారిశుధ్య కార్మికులకు అవగాహన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయము, కడప ఓం శాంతినగర్ సేవాకేంద్రం నందు కడప నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు "ఆధ్యాత్మిక విలువలతో కూడిన జీవన విధానము" పై అవగాహన మరియు వారికి సన్మాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడప నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పి. శ్రీనివాసరావు ఆంధ్రా కర్ణాటక సబ్-జోన్ అదనపు ఇన్-ఛార్జ్ రాజయోగిని బ్రహ్మా కుమారి గీత దీదీ జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమ మును ప్రారంభించారు. రాజయోగిని బ్రహ్మాకుమారి గీత దీదీ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ, కడప నగరంలో పారిశుద్ధ కార్మికుల సేవలు అత్యున్నతమైనవని వారు ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. వారు మానసికంగా మరియు దృఢంగా ఉండుటకొరకు రాజయోగ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. రాజయోగ మెడిటేషన్ ద్వారా వారి వారి విధులను సక్రమముగా నిర్వహిస్తూ, ప్రశాంతమైన జీవితమును గడపగలరని తెలిపారు. తదనంతరం బ్రహ్మా కుమారి కావ్య అక్క య్య మరియు బ్రహ్మాకు మారి ప్రదీప అక్కయ్య ఆధ్యాత్మిక జీవన విధాన ముపై శిక్షణ ఇస్తూ, చెడు అలవాట్ల నుండి ఎలా దూరం కావాలో తెలియజేసి, రాజయోగ మెడిటేషన్ అభ్యాసం చేయించా రు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడప నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయము వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ మరియు పారిశుద్ధ కార్మికుల సన్మాన కార్యక్ర మము చాలా ఉదాత్తమైనదని, పారిశుద్ధ కార్మికులు తమ విధులను సక్రమముగా నిర్వహించుటకు ప్రజల యొక్క సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. రాజయోగిని బ్రహ్మాకుమారి గీత దీదీ డిప్యూటీ కమిషనర్‌కి ఈశ్వరీయ కానుకను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులందరి చేత తమలోని ఒక చెడు గుణమును ఈ రోజునుండి విడిచిపెట్టగలమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమము లో పాల్గొన్న 40 మంది పారిశుద్ధ కార్మికులందరిని సన్మానించి, ఈశ్వరీయ కానుకను అందజేశారు.

బీమాపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: వాహనాల బీమా సౌకర్యంపై ఎంవిఐ బివి ప్రసాద్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 35వ జాతీయ భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశానికి వాహనాల యజమానులు, ప్రైవేటు డ్రైవర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వాహనం బీమా చేయించుకోవాలన్నారు. దీని వల్ల అనేక ప్రయోజనాలు సిద్ధిస్తాయని వెల్లడించారు. బీమా వాటి ప్రయోజనాలు తదితర అంశాలను ఆయన వివరించారు.

సిద్ధం సభకు జనం సిద్ధంకావాలి

విశాలాంధ్ర-వేంపల్లె: అనంత జిల్లా రాప్తాడు లో ఈ నెల 18వ తేదీన జరిగే సిద్ధం బహిరంగ సభకు జనం సిద్ధంకావాలని వైసీపీ వేంపల్లె మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి పిలుపునిర్చారు.స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన జెసిఎస్ కన్వనర్ ఆర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీలు, సర్పంచులతో కలిసి ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా పేదలు అనేక విధాలుగా లబ్దిపొందారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాప్తాడు బహిరంగ సభకు సుమారు 30 వాహనాలల్లో తరలి వెళ్లేందుకు ప్రతి కార్యకర్తల సిద్ధంకావాలని కోరారు. విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిల్ సప్లై డైరెక్టరు షబ్బర్, యువజన విభాగం కన్వీనరు రవిశంకర్‌గౌడ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-గాలివీడు: త్వరలో పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఏఎస్ డబ్ల్యూ సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని బీసీ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నదని ప్రతి ఒక్కరు చదువు పైన ధ్యాస ఉంచి ఒక పద్ధతి ప్రకారం ప్రణాళిక బద్ధంగా చదవాలని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహాలలో అందిస్తున్న వివిధ సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయండి

విశాలాంధ్ర-మదనపల్లి : మండలంలో కొత్తపల్లి గ్రామంలో నాదెండ్ల విద్యా సాగర్ నివాసంలో గురువారం ఉదయం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, రాటకొండ మధుబాబు,బాలు స్వామి, నవీన్ చౌదరి, సుధాకర్ నాయుడు,యాలగిరి దొరస్వామి నాయుడు,జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర పలువురు రాజకీయ ప్రముఖులు కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో ప్రస్తుత రాజకీయాల గురించి, రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చర్చించారు.

టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయండి

టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి :టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం మదనపల్లికి వచ్చిన కిషోర్ కుమార్ రెడ్డిని స్థానిక టిడిపి, జనసేన నేతలు సాధరంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వైసీపీ ఎత్తులను చిత్తు చేసేలా ప్రజలకు వైసిపి అరాచక పాలన గురించి వివరించాలన్నారు. జనసేన రాష్ట్ర కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ.. దొంగ ఓట్లతో గద్దెనెక్కాలని వైసీపీ చూస్తోందని చెప్పారు. జనసేన, టీడీపీ కార్యకర్తలు, నాయకులు దొంగబట్ల పైన ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో మదనపల్లి టీడీపీ నేత యాలగిరి దొరస్వామి నాయుడు, నాదేళ్ల విద్య సాగర్, బాలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవం

మాట నిలుపుకున్న నేత జగన్

విశాలాంధ్ర-గుర్రంకొండ : మండలంలోని వేల్లోపల్లి గ్రామంలో నూతన సచివాలయం నిర్మాణం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సద్రీన్ ముక్తి యార్ ఆర్ బీ కే చైర్మన్ జయచంద్రారెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర మాట్లాడుతూ జగన్ ఇచ్చిన మాట ను గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించడమే ఏకైక ధ్యేయంగా ప్రతి గ్రామంలో సచివాలయం విలేజ్ క్లినిక్, ఆర్‌బికే కార్యాలయంలో నిర్మించి గ్రామాలలో సేవ అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో మరోవారు జగన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగర్ విండో చైర్మన్ నక్కా చంద్రశేఖర్, ఎల్పి రమణ పంచాయతీ కార్యదర్శి నందిని ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

మోడీ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దాం

నేడు దేశవ్యాప్త కార్మికుల సమ్మె జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి :ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి మదనపల్లి అధ్యక్ష కార్యదర్శులు వర్రి సురేష్ కుమార్ నాగరాజు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ కమిటీ సమావేశం ఎస్‌టియూ టీవీ రెడ్డి కార్యాలయంలో నిర్వహించారు. మదనపల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి స్థానిక బెంగ ళూరు రోడ్డు బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి కార్మిక చట్టాలను వ్యవసాయ కార్మిక చట్టాలు గాని రద్దు చేయాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సి2ం50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలి.రైతుల రుణాలు మాఫీచేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.కనీస వేతనం రూ. 26 వేలు అమలుచేయాలి. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ. 2 లక్షల కోట్లు కేటాయించి, 200 రోజులకు పెంచాలి. వేతనం రూ. 600లు పెంచాలి. 2 పూటల పని, ఆన్లైన్ మస్టర్ రద్దుచేయాలి.ఆహార భద్రత చట్టాన్ని పటిష్టపరచాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి. కడప ఉక్కును నిర్మించాలి. విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలి. స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలి. భూహక్కుల చట్టం 27/23ను ఉపసంహరించాలి. చుక్కల భూములు, బంజరు భూములన్నిటికి పట్టాలు ఇవ్వాలిని పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితులకు పూర్తి పునరావాసం, నష్టపరిహారం ఇవ్వాలి. బంజరు భూములకు కూడా చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి.రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల భీమా పథకం పెట్టాలి.సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారాలు, భీమా సౌకర్యం ఇవ్వాలి.అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహరించాలి. ఆదివాసుల హక్కులను కాపాడాలి. కృష్ణాజలాల పంపిణీలో రాష్ట్ర హక్కులు కాపాడాలి. ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా వెంటనే ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు పృథ్వీరాజ్. వాసు. వెంకటరత్నమ్మ. భాగ్యలక్ష్మి. ఉమారాణి. లోకేష్.శ్రీనివా సులు. శంకర్ ప్రసాద్. వెంకటరమణ. మధు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఓ.భాస్కర్ రెడ్డి అంతిమయాత్ర

విశాలాంధ్ర-పీలేరు: బుధవారం మృతి చెందిన వితలం గ్రామ మాజీ సర్పంచ్ ఓ. భాస్కర్ రెడ్డి అంతిమయాత్ర గురువారం అశ్రునయనాల మధ్య జరిగింది. సుమారు 30సంవత్సరాలు వితలం గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవ అందించారు. ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించడానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితోపాటు రాజకీయ రహి తంగా అనేకమంది ప్రముఖులు హాజరయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బుధవారం కుటుంబ సభ్యులు, సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య అంతిమయాత్ర ముగిసింది. భాస్కర్ రెడ్డి లాంటి ఆదర్శ రాజకీయ నాయకుడు మృతి చెందడంతో ఒక శకం ముగిసినట్లు అయింది. అంతి మయాత్రలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎంపి వెంకట మిథున్ రెడ్డి తరపున పిఆర్ఓ ఉదయ కుమార్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు కృష్ణప్ప, ఆయన కుమారులు ఓ.శ్రీధర్ రెడ్డి, ఓ.మహేశ్వర్ రెడ్డి, కోడళ్ళు అహల్యా రెడ్డి, ఇందు రెడ్డి, కూతురు రేగంటి రేఖా రాణి, అల్లుడు, స్వరాజ్ కుమార్ రెడ్డిపాల్గొన్నారు.

కిడ్నీ డయాలసిస్ బాధిత కుటుంబానికి జనసేన నేత రవి చేయూత



విశాలాంధ్ర-పీలేరు:కిడ్నీ దయాలసిస్ బాధిత కుటుంబానికి జనసేన నేత, జిల్లా కార్యదర్శి కలప రవి చేయూత ఇచ్చారు. పీలేరు మండలం లోని చెరువు ముందర పల్లిలో జనసేన పీలేరు మండల నాయకులు కిడ్నీ దయాలసిస్ జరుగుతున్న హరి కుటుంబానికి ప్రతి నెల నిత్య అవసర సరుకులు అందిస్తామని మాట ఇచ్చిన ప్రకారంగా ఇందులో భాగంగా 50కేజీల బియ్యం, నెలకి సరిపడా నిత్య అవసర వస్తువులు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు వల్లెపు మోహన్ కృష్ణ, ఉప అధ్యక్షులు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, కార్యదర్శి నవీన్, జనసేన నాయకులు హరీష్,కాపు యువసేన అధ్యక్షులు అందే సురేష్, జన సైనికులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రమాదవశ్యాత్తు తన ఎడమ చేతిని కోల్పోయిన కుమార్‌కు అండగా ఉంటామని ప్రభుత్వం నుండి పింఛన్ వచ్చేలా కృషి చేస్తామని తెలియచేయ్యడం జరిగిందన్నారు.. అలానే గ్రామంలో అన్యాక్రాంతం ఐన ఎస్‌సి అస్సైన్డ్ భూములని జనసేన - తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం రాగానే హక్కు దారులకు పట్టాలు అందించేలా కృషి చేస్తామని తెలియచేయడం జరిగిందన్నారు.

ఇందిరమ్మ కాలనీలోశ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఇందిరమ్మ కాలనీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆవ రణలో తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళ వాయి సురేష్ కుమార్ రెడ్డి, (కంచి సూరి)శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో,తిరుపతి కి చెందిన శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరపున యూరాలజీ, జనరల్ వైద్యురాలు డా:వేద తేజ, ప్రీతి, లోకేశ్వరి, జ్యోతిలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన యాక్సిడెంట్,ఫ్రాక్చర్, పక్షవాతం,జ్వరం, మలేరియా డెంగ్యూ, ఫోలియో, వెన్నెముక వ్యాధి, మెదడులోని గడ్డలు,టిబి, థైరాయిడ్, బిపి, షుగర్,లాంటి వ్యాధ్యులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, వెంటి లేటర్, వెన్నెముక ఆపరేషన్ లు, తలలో రక్తం గడ్డకట్టడం, పాయిజన్, లాంటి మేజర్ కేసులకు ,అన్ని విభాగాలు కల్గి ఉన్నాయని,కార్డు కలిగిన వారికి తిరుపతి శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తామని అన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం గురువారం ఉదయం 9:గంటల నుండి మధ్యాహ్నం 2వరకు రెండు వం దల మందికి వైద్యం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతి నిధి,కోటపల్లె బాబురెడ్డి,పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్‌మల్లి,మండల ప్రధాన కార్యదర్శి, పసుపులేటి లక్ష్మీకర,అగ్రహారం వెంకట రమణా రెడ్డి, స్వరూప్ కుమార్ రెడ్డి,చెన్నారెడ్డికాలనీ హరి,రెడ్డి ముని, షామియాన జయన్న, ముడుపుల వేముల భాస్కర, యల్లమంద శ్రీను, మాజీ సర్పంచ్ చంద్రయ్య, హరి, సురేంద్ర, పద్మావతి నగర్ మురళీ మోహన్, సురేష్, అబ్బ వరం సురేష్,ప్రభాకర్ రాజు, కాలనీ ఎర్ర సీను,ఆంజి, చిరం జీవి, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

పీలేరు కోర్టు ఆవరణలో సిమెంట్ బల్లల ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు కోర్టు ఆవరణలో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసినట్లు జోన్ చైర్ పర్సన్ జూటూరు అరవింద్ బాబు తెలిపారు.డిస్ట్ వి 211ఏ రీజియన్ 1 జోన్ 1 జోన్ చైర్ పర్సన్ ఫ్రెండ్లీ విజిట్ సందర్భంగా గురువారం పీలేరు వి 211ఏ వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్తంగా సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారన్నారు. సిమెంటు బల్లలను ఇచ్చిన దాతలు జోన్ చైర్ పర్సన్ జూటూరు అరవింద్ బాబు,వాసవి క్లపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొగ్గరపు సురేష్ బాబు,వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ ఆమూరి శివఫణేష్ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమానికి వి 211ఏ జోన్ చైర్ పర్సన్ గోల్డెన్ కేసీజీఫ్ జూటూరు అరవింద్ బాబు క్యాబినెట్ మెంబర్లు సకల హరి ప్రసాద్ గ్రందే గణపతి, కేసర్ల భరత్ కుమార్, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ ఆమూరి శివఫణేష్ ట్రెజరర్ రాచపల్లి అనిల్ కుమార్ వాసవి కపుల్స్ క్లబ్ సెక్రెటరీ ఆమూరి శంకర్ నాథ్ ట్రెజరర్ బందారు ఉమా మహేష్ సభ్యులు రేకులకుంట చంద్రశేఖర్, అక్కడ ఉన్నటు వంటి లాయర్లు లాయర్ అన్సారీ,లాయర్ వెంకటరమణారెడ్డి, లాయర్ చంద్రకుమార్ రెడ్డి, లాయర్ పీవీ రెడ్డి, లాయర్ దొరస్వామి నాయుడు, లాయర్ కె సుధాకర్ రెడ్డి, లాయర్ చిన్న రెడ్డప్ప, లాయర్లు పాల్గొన్నారు.

జలం లేని జలజీవన్.?

నవ్వులు పాలవుతున్న కేంద్ర తాగునీటి పథకం

తాగునీటి కోసం ప్రజల ఎదురుచూపులు

విశాలాంధ్ర -రామసముద్రం : జలం లేని జలజీవన్ పథకం కేంద్ర తాగునీటి పథకం నవ్వుల పాలవు తోంది. తాగునీటి కోసం ప్రజలు గడచిన ఏడాది నుండి ఎదురుచూస్తున్నారు అధికారులు నిర్లక్ష్యం ప్రజలకు శాపం అవుతోంది కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి తాగునీరు అందించాలన్న సంకల్పంతో జలజీవన్ మిషన్ తీసుకొచ్చింది అయితే రామసముద్రం మండలంలో జల జీవన్ మిషన్ నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా మారింది. మండలంలోని వూ గాంధీ నగరంలో జలజీవన్ మిషన్ ద్వారా ఏడాది క్రితం త్రాగునీటి కోసం బోరువేశారు. అయితే ఇప్పటిదాకా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించలేదు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని వాపోతున్నారు బోరు వద్ద మాత్రం గొప్పగా జల జీవన్ మిషన్ బోర్డు ఏర్పాటు చేశారు అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తే ప్రజలకు వెంటనే నీటి సౌకర్యం అందుతుంది పథకం బోర్డుకే పరిమితమా లేక ప్రజలకు నీటిని అందుబాటులోకి తీసుకొస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా నూతన పాలనాధికారి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీరం సక్సెస్ ర్యాలీతో మారుమ్రోగిన కడప నగరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ -2024 ఫలితాలకు చిహ్నంగా బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల యాజమాన్యం సమక్షంలో విద్యార్థుల విజయ యాత్రను కడప నగరంలో అట్టహాసంగా నిర్వహించారు. బీరం విద్యా కుసుమాలైన వి. సాత్విక(99.62), పి.లక్ష్మీ గణేష్ (99.51),జి. నాగదస్తేశ్వర కుమార్ (99.32), పి కేదార్నాథ్ (99.13), శ్రీ విష్ణువర్ధన్ (98.40), పి.లక్ష్మీ భావన (98.00), పి.ప్రియ దీపిక(97.01), ఎన్. అఖిల్ కుమార్ (97.01),సి.హరి ధనుష్ (95.61), కె.సుమంత్ రెడ్డి (95.34), బి.సాయి తేజ రెడ్డి(95.12)పర్సంటైల్,మరియు 90 పర్సంటైల్ కి పైగా 22 మంది విద్యార్థులు సాధించారు. వారి ఘన విజయానికి ప్రతీకగా వారితోపాటు 600 మంది విద్యార్థులు,అధ్యాపకులు ఒక ప్రభంజనంలా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిఓ మధుసూదన్, డీఎస్పీ షరీఫ్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఓబులేసు నందన్ విచ్చేశారు. మొదటగా కడప నగరంలోని బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల ప్రాంగణంలో అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ర్యాలీని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్థాపించిన అనతి కాలంలోనే ప్రారంభించిన మొదటి బ్యాచ్ తోనే 20 మంది విద్యార్థులు ఐఐటీ,యన్ఐటి సీట్లు సాధించడమే కాకుండా, రెండవ బ్యాచ్ తో కూడా ఆ ర్యాంకులకు దీటుగా 22 మందికి 90 కి పైగా పర్సంటైలు రావడం మన జిల్లా పేరును ఆల్ ఇండియా స్థాయిలో వినపడేలా చేసినందుకు గర్వకారణంగా ఉందని భవిష్యత్తులో ఐఐటి, నీట్ ర్యాంకులకు బీరం ఒక బ్రాండ్ గా మారుతుందని ఐఐటి, నీట్ కలలు నెరవేర్చుకునేందుకు బీరం కళాశాల ఒక నిలయంగా మారిందని తెలియజేశారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సురేష్‌కుమార్, వీసీ కుడా ఓబులేసు నందన్ మాట్లాడుతూ బీరం విద్యా ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండేలా ఈ విద్యా సంవత్సరం నుండి కడప నగరంలో జిల్లా పరిషత్ భవన సముదాయంలో నూతన జూనియర్ కళాశాల బ్రాంచ్ ప్రారంభించారని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని తమ ఐఐటి, నీట్ కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనుభవం, అంకితభావం కలిగిన యాజమాన్యం,అధ్యాపక బృందం,ఆకర్షణీయమైన భవన సముదాయం బీరం విద్యాసంస్థల యొక్క ప్రత్యేకత అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈఈ మెయిన్స్ లో పర్సంటైల్ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి వారి విజయానికి స్ఫూర్తిగా ఊరేగిస్తూ కడప నగరం యందు ర్యాలీని అట్టహాసంగా నినాదాలతో, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, జనరంజకంగా కొనసాగించారు. ఈ జైత్రయాత్రలో బీరం కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ,డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్,స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ చందర్, విద్యార్థులు, అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

నేపాల్ దేశ ఉన్నత విద్యా సమ్మేళనంలో వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర- కడప వైవీయూ : అంతర్జాతీయ స్థాయిలో విద్య బోధన పరిశోధన విధానాలు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని ప్రోత్సహించేలా నేపాల్ దేశంలో ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం " భారత్ నేపాల్ విద్యా సమ్మిట్-2024" లో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. నేపాల్ దేశంలోని దులికెల్ లో ఉన్న కాట్మండు విశ్వవిద్యాలయంలో జరిగే సమ్మిట్ కు ఉత్తర భారత దేశంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులకు ఆ దేశం ఆహ్వానించింది. ఈ సమ్మిట్ ను నేపాల్ దేశ ప్రధాని ప్రారంభించారు. ఆసియా దేశాలలో ఉన్నత విద్యలో అమలు చేస్తున్న తమ విధానాలు, పరస్పర ఆలోచనలు పంచుకోనున్నారు.గ్లోబల్ అకడమిక్ "ను సృష్టించడం కోసం విదేశీ విశ్వవిద్యాలయాలతో మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ చేసుకోనున్నారు. నేపాల్ , ఆసియా దేశాల విద్యార్థులను ఆకర్షించడంలో సహాయ పడటం కూడా సమ్మిట్ లక్ష్యం పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల: మండల పరిధిలోని వై కోడూ రు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్ సునంద(48) గురువారం మృతి చెందారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సునంద గురువారం తుది శ్వాస విడిచారు సునంద భర్త సిరిగిరెడ్డి శివారెడ్డి కూడా ఓ పర్యాయం గ్రామ సర్పంచ్ గా పని చేశారు ప్రస్తుతం ఈయన టిడిపిలో కీలక నేతగా వ్యవహరిస్తు న్నారు. మాజీ సర్పంచి సునంద మృతి పట్ల టిడిపి నియోజకవర్గ బాధ్యులు చది పి రాళ్ల భూపేష్ రెడ్డి , రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తో పాటు పలువురు వ్యక్తం చేశారు ఆమె మరణ వార్త తెలియగానే శివారెడ్డి కుటుంబ సన్నిహితులు, స్నేహితులు, బంధువులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

.. ప్రజలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకో ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలన్నారు. జగన్ సంక్షేమం పేరిట సంక్షోభం చేశారన్నారు. అనంతరంఎమ్మెల్సీ రామచంద్ర య్య మాట్లాడుతూ రాజధాని గురుంచి వైవీ సుబ్బారెడ్డి మాట్లాడటం హేయనీయం అన్నారు. సుబ్బారెడ్డి కి రాజధాని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అన్నారు. వైవీ సుబ్బారెడ్డి కి మెదడు లేదన్నారు. గడచిన ఐదు సంవత్సరాలు మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. ప్రపంచం లోనే అత్యంత అవినీతి పరుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఒకపక్క అభివృద్ధి అంటూనే కార్పొరేషన్లను ఏర్పాటు చేసి కూర్చునే దానికి కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేవు అన్నారు. ఎక్కడ చూసినా మనుషులు చనిపోతే పూడ్చడానికి స్థలం కూడా లేకుండా కబ్జాలకు గురి చేశారని అన్నారు. వైసీపీ లో లబ్ది పొందిన వారే పార్టీలో కొనసాగుతున్నారు. గ్రేటర్ రాయలసీమ లో బలిజల కు ఒక్క సీటు కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి హరి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

...కొరవడిన పాలన

(మొదటి పేజీ తరువాయి) బయోమెట్రిక్ ఎన్ని గంటలకు వస్తారో తెలియని పరిస్థితి? ఏది ఏమైనా గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది అలసత్వం కనబడుతుంది గ్రామ సచివాలయంలో సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విధి నిర్వహణలో ఉండాలని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు.

వైసీపీ నాయకుడి రెడ్డయ్యతో యువ నాయకుడు రితీష్ రెడ్డి భేటీ

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయంలో ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ను బుధవారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి అట్లూరు మండల వైకాపా నాయకులతో కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రితీష్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎక్కువమందిని చేర్పించేందుకుపలు అంశాలపై వారితో సుదీర్ఘంగా మంతనాలుజరిపారు. తెలుగుదేశం పార్టీకి మండల ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ పై చర్చించారు. వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేర బోయేనాయకులకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. రెడ్డయ్య ఏర్పాటు చేసిన తేనేటి విందు ను ఆరగించి, అక్కడకు వచ్చిన ప్రతి కార్యకర్తను పేరుపేరునా యువ నాయకుడు పిలవడంతో వారి సంతో షాలకు అవధులు లేకుండా పోయింది. అలాగే మాజీ మండల వైఎస్ఆర్సిపి నాయకుడు రామకృష్ణారెడ్డి యోగక్షేమాలని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉపతి సుబ్బారెడ్డి, పొత్తపినరసింహ, బోవిల్ల నర్సారెడ్డి, అగ్రహారం నర్సారెడ్డి, బోవిళ్ళ. విష్ణువర్ధన్ రెడ్డి, దున్నుతల.విష్ణువర్ధన్ రెడ్డి, పాత అట్లూరుఈశ్వర్ రెడ్డిభారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పర్యటన అడ్డుకోవడం హేయం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య అని జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి,కో కన్వీనర్ పగడాల వెంకటేష్, సీనియర్ నాయకులు ముద్ద పోలు రామసుబ్బయ్య,ఆలం రమే ష్, దాసరి వీరేంద్ర తీవ్రంగా ఖండించా రు. .వైసిపి కీ ఇవే చివరి ఎన్నికలు అని పేర్కొన్నారు.మీ ఆగడాలు ఇక సాగవని హెచ్చరించారు.

నిరుద్యోగ యువతకు వరం "మోడల్ కెరీర్ సెంటర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఒకప్పుడు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయాలు అభ్యర్థుల విద్యార్హతలు నమోదు చేసి ఎంప్లాయిమెంట్ కార్డులు ఇవ్వడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల సంబంధించి ఇంటర్వ్యూ కాల్ లెటర్స్ పంపుతూ కిటకిట లాడేవి. కాలనుగుణంగా ఆ తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాల యాలు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసుకొని ఉద్యోగాల ఎంపిక చేసుకుంటున్నాయి. దీంతో ఉపాధికల్పన కార్యాలయాల మనుగడ ప్రశ్నార్థకమైంది. ఉపాధికల్పనా కార్యాలయాలు మరుగున పడుతాయోమో అనుకుంటున్న తరుణంలో మారుతున్న ఆధునిక టెక్నాలజీతో ప్రస్తుతం ఉపాధి కల్పన కార్యాలయాలకు ఊతమొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఇంటర్ లింకింగ్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ క్రింద నిధులు కేటాయించి ఉపాధికల్పన కార్యాలయాలను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుకొని మోడల్ కెరీర్ సెంటర్లు ఏర్పాటు చేసింది. దీంతో ఈ మోడల్ కెరీర్ సెంటర్ ముఖ్య లక్ష్యం నిరుద్యోగ యువతలో స్కిల్ ను పెంపొందించడం, జాబ్ డ్రైవ్ నిర్వహించడం. అలాగే ఆఫ్ లైన్, ఆన్ లైన్ ద్వారా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలుగా శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ శాఖలు ఉద్యోగాల ఎంపిక సంబంధించి ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసుకున్నాయి. ఏ.పి.ఎస్.పి, పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు బ్యాంకింగ్, వైద్యశాల తదితర ప్రభుత్వశాఖలు నేరుగా ఉద్యోగులను ఎంపిక చేసుకుంటున్నాయి. దీంతో ఒకప్పుడు కీలకపాత్ర పోషించిన జిల్లా ఉపాధికల్పన కార్యాలయాలు నామ మాత్రంగా మారడంతో వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారాయి. ఉపాధికల్పన కార్యాలయాలు మరుగున పడుతాయోమో అనుకుంటున్న తరుణంలో మారుతున్న ఆధునిక టెక్నాలజీ తో ప్రస్తుతం ఉపాధికల్పన కార్యాలయాలకు ఊతమొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఇంటర్ లింకింగ్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ క్రింద నిధులు కేటాయించింది. జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో రూ.9.50 లక్షలు మైనర్ సివిల్ పనులు, రూ.20.50 లక్షలతో ఐ.టి ప్రొక్యూర్ మెంట్ అండ్ ఎఫ్.అండ్ ఎఫ్ ఏర్పాటు చేశారు. 16 కంప్యూటర్లు, వైఫై కనెక్టివిటీతో కూడిన ఎయిర్ కండీషన్ తో కూడిన ఐ.టి ల్యాబ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయి. ఈ ఉద్యోగాలు పొందేందుకు వీలుగా నిరుద్యోగ యువతలో స్కిల్ పెంపొందించడం, జాబ్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు. నేషల్ కెరీర్ సర్వీస్ (ఎన్.సి.ఎస్) పోర్టల్ (�…అ.ఎం.గ్రశీ.అ)లో నిరుద్యోగ యువత తమ విద్యార్హతలను నమోదు చేసుకుంటే దేశంలో ఎక్కడ ఉద్యోగ అవకాశాలు వున్నా సమాచారం అందుతుంది. తదనుగుణంగా దరఖాస్తు చేసుకొని ఉద్యోగాలు పొందవచ్చు.

ఏడాదిలో 5211 ఉద్యోగాలు: జిల్లా ఉపాధికల్పన అధికారి ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య జిల్లాల్లో 2023 సంవత్సరంలో 45 జాబ్ డ్రైవ్లు నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌లలో 15,078 మంది పాల్గొనగా, 5211 మంది ఉద్యోగాలు పొందారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఏ సురేష్ కుమార్ మాట్లాడుతూ మోడల్ కెరీర్ సెంటర్ నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు చక్కటి దిక్సూచీ అన్నారు. మోడల్ కెరీర్ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యం నిరుద్యోగ యువత లో స్కిల్ ను పెంపొందించడం , జాబ్ డ్రైవ్ నిర్వహించడం అన్నారు. ఆధునిక పరిజ్ఞాన్ని పెంపొందించి ఉద్యోగాలు పొందేందుకు తమ వంతు సహకరిస్తామన్నారు. నిరుద్యోగ యువత తమ సమయాన్ని వృధా చేసుకోకుండా మోడల్ కెరీర్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైసీపీలో మిగిలేది ఆ ఇద్దరేనా...?

వీరాభిమానులు సైతం పార్టీకి దూరం - వేడెక్కిన రాజకీయం

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలో ప్రముఖంగా చెప్పుకునే వారు వైసీపీలో ఉండే విధంగా కని పించడం లేదని చివరికి ఆ ఇద్దరు తప్ప అంతా వైసీపీని వీడే విధంగా ఉన్నారని టీ బంకుల, బస్టాండ్‌ల దగ్గర చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యే పనితీరుపై అసహనం తో కొంతమంది, పదవులు ఇవ్వలేదని కొంతమంది, మేము అడిగిన ఏ పని చేయలేదని మరికొంతమంది ఏది ఏమైనా వైసీపీని వీడే వారే అధికంగా మండలంలోని నాయకులు కనిపిస్తున్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమానులుగా ఉండి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉండేవారు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్నారు. మండలంలో ఎంతో కొంత ఓట్లను ప్రభావితం చేసే ఓ ప్రముఖ సీనియర్ నాయకుడు టిడిపిలో చేరుతుండడం మరో ప్రముఖ నేత పలుమార్లు మండల పదవులు చేపట్టిన కుటుంబం కూడా టిడిపి వైపు మొగ్గు చూపడం, మండలంలో ప్రముఖ కుటుంబంగా చెప్పుకునే డాక్టర్ కుటుంబం కూడా టిడిపి వైపు ఉన్నారు. పూర్వం నుంచి రాజకీయ కుటుంబం గా ఉండి పేద కుటుంబాలకు అండగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారు. తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకోక పోయినా ఓటు వేసేది మాత్రం మా మామ పుత్తా కే అని బల్ల గుద్ది చెబుతున్నారు. వారికి ఉన్న కెపాసిటీకి వారు సిన్సియర్ గా ఓటు వేయమని అడిగితే కొన్ని వందల ఓట్లను ప్రభావితం చేస్తారని చెప్పుకుంటు న్నారు. అలాగే ఎన్నో పదవులు చేపట్టి మండలంలో ఆర్థికంగా బాగా ఉన్న, అవసరమైతే డబ్బు ఖర్చు పెట్టి నా అనుకున్న వాళ్ళను ఓటు వేయమని చెప్పినా ఆయన కూడా మండల వ్యాప్తంగా ఎన్నో ఓట్ల ప్రభావితం చేసే శక్తి ఉందని చెబుతున్నారు. అలాగే పార్టీలో చేరబోయే మరో సీనియర్ నేత కూడా ఆర్థికంగా పేదలకు అండగా ఉండి వారి కుటుంబ అవసరాలను ఆర్థికంగా ఆదుకుంటూ వారికి అండగా ఉన్న ఈ సీనియర్ నాయకుని మాటకు పేద కుటుంబాలలో మంచి పలుకుబడి ఉంది. ఆయన చెబితే కొన్ని వేల ఓట్లను ప్రభావితం చేస్తారని చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా మండలంలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగలక తప్పదని భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తోందని భారీ మెజారిటీ తధ్యమని పలు కూడళ్లలో మరియు టీ బంకుల దగ్గర చర్చించుకోవడం గమనార్హం.

వైసీపీ పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం

విశాలాంధ్ర-రాజంపేట : వైసిపి పాలన లో ఆంధ్ర రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన ఇండేన్ గ్యాస్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి తమ అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటనకు సెల్ టవర్ సాకు చూపి పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి గానీ, వైసిపి మంత్రులకు గాని ఏనాడు సెల్ టవర్లు అడ్డు రాలేదా అని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యాయము, ప్రతిపక్షాలకు మరొక న్యాయమా అని మండిపడ్డారు. టిడిపి, జనసేన కూటమికి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓటమి భయంతోనే తమ నాయకుడి పర్యటనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది తాము అధికారంలోకి వస్తామని, దౌర్జన్య, నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

గేటు వసూళ్ల వేలం వాయిదా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దినసరి మార్కెట్ గేటు వసూళ్ల కాంట్రాక్టు వేలం ప్రక్రియ శుక్రవారానికి వాయిదా పడింది. ఇందుకు సంబంధించి గురువారం నిర్వహించిన వేలంపాటలో ఇరువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అయితే సర్కారు వారి పాటను రూ.18,40,366గా నిర్ణయించడం ఇందుకు జీఎస్టీ రూ.4లక్షలు చెల్లించాల్సి వస్తుందని భావించిన కాంట్రాక్టర్లు వేలంపాటలో మౌనం దాల్చారు. దీంతో అధికారులు పాటను శుక్రవారం 11 గంటలకు వాయిదా వేస్తూ నిర్ణ యం తీసుకున్నారు. కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డితో పాటు లక్కా సురేష్‌రెడ్డి, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పులివెందులకు కేరళ కొబ్బరికాయలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందు లకు కేరళ రాష్ట్రం నుంచి కొబ్బరికా యలు వచ్చా యి. కొబ్బ రి కాయల్లో సంకర జాతికి చెందిన కొబ్బరి కాయలు చూడ ముచ్చటగా ఉన్నాయి. అయితే ఇవి కూడా సగటు మనిషి ఆరోగ్యానికి దోహదపడతాయి. వీటి ధర కూడా మిగతా కొబ్బరికాయల తో సమానంగానే ఉంది. మండు వేసవి అరుదెంచకముందే ఎండలు భగ్గుభగ్గుమంటున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. వేసవికాలంలో కొబ్బరినీళ్ళ శ్రేష్ఠమని ప్రజలు భావిస్తారు. దీంతో వేసవి పూర్తయ్యే వరకు వీటికి భలే గిరాకి ఉంటుంది. దీని వల్ల వ్యాపారులకు కూడా కాస్త ఉపాధి లభిస్తుంది. సాధారణంగా చిత్తూరు, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో పండించిన కొబ్బరికాయలు పులివెందుల ప్రాంతానికి దిగుమతి అవుతుంటాయి. ఈ క్రమంలో కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన హైబ్రీడ్‌కు చెందిన కొబ్బరికాయలు ఆకర్షణీయంగా ఉన్నాయి. అయితే వీటి నీళ్లు ఉప్పగా ఉంటాయని తెలుస్తోంది. అయినా ఆరోగ్యానికి ఉపయోగ పడతాయి. చాలా మంది బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు తీపితో కూడి కొబ్బరినీళ్లు తాగేందుకు సుముఖత చూపరు. తీపిరుచి కలిగిన కొబ్బరికాయలను ఇష్టపడతారు. దీని వల్ల రెండు రకాల కొబ్బరినీళ్లు మనిషి ఆరోగ్యానికి దోహదపడతాయి. నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినందున తమకు రవాణా చార్జీలు భారీగా ఉంటాయ ని. అందుకు రవాణా చార్జీలకు తగ్గట్టుగా కొబ్బరికాయల ధరలు నిర్ణయిస్తామని వ్యాపారి టెంకాయ రాము ఈ సందర్భంగా వెల్లడించారు.

శరవేగంతో ఆర్టీసీబస్టాండ్ పనులు

విశాలాంధ్ర - కమలాపురం : శరవేగంతో నూతన ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతంగా నిర్వహించారు. కమలాపురం నగర పంచాయతీ ఏర్పడిన నుండి కమలా పురం పాయ సంపల్లె, వివిఎస్‌పల్లి పాలగిరి పులివెందుల మీదుగా ఆర్టీసీ బస్సు ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేశారు. మరోపక్క కమలాపురం కోగటం సంబటూర్ ప్రొద్దు టూరు మీదుగా ప్రతిరోజు ఆర్టిసి బస్సు ప్రయాణికులకు సేవలందిస్తున్నది. ఈ నేపథ్యంలో గత శాసనసభ్యుడు మాజీ మైసూరా రెడ్డి బస్టాండ్ ప్రారంభిం చగా మూడు రెండు రోజుల సందడి మాత్రమే ఆర్టీసీ బస్సులు బస్టాండ్ కు చేరుకునేది. అయితే ఈ ప్రభుత్వంలో గుప్తదారుడు శరవేగంతో ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతం కావడంతో నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరోపక్క నగరంలో ప్రధానం గా రైల్వే గేట్ సమస్య ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోపలికి చేరుకుంటాయా అనే ప్రశ్న వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గం కేంద్రం అయినప్పటికీ పేరుకు రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ కరోనా సమయం నుండి అరకొర రైలు మాత్రమే నిలుపుదల చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఎవరైనా వయోవృద్ధులు ఏదైనా ఆపరేషన్లు అయిన వారిని ఇతర ప్రాంతాల నుండి మండల పరిధిలోని పలు గ్రామాలకు వృద్ధులకు రైలు ప్రయాణం ఎంతగానో ఉపయోగ పడేదని కానీ. ఇతర నగర పంచాయతీల కన్నా కమలాపురం నగర పంచాయతీ ఎందులో అభివృద్ధి చెందిందో తెలియదు అంటున్నారు ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రం సచివాలయాలు గ్రామ సచివాల యాలు ఆర్.బి.కె కేంద్రాలు ఉన్నాయని కానీ ఈ నగర పంచాయతీలో మాత్రం రైల్వే గేట్ సమస్య తో ప్రజలు విసిగిపోతున్న విషయం స్థానిక నాయకుల నుంచి ఉన్నత అధికారుల వరకు సమస్య తెలిసిందన్నారు. బస్టాండ్ నుండి ప్రధాన రహదారిలోని మూడు రోడ్ల కూడలి వరకు మూడు లేదా 6 కిలోమీటర్లు ఉన్నప్పటికీ రూ 15/-ఆటో వారికి చెల్లిస్తున్నారని మరోపక్క ఆర్టీసీ బస్సు కడప కమలాపురం బైపాస్ బస్సులో టికెట్ రూ. 30/-తీసుకున్నప్పటికీ బైపాస్ పేరుతో కిలోమీట ర్లు మిగల పెట్టుకుంటు న్నారని ప్రయాణికులు వాపోతున్నా రు. నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి అయ్యాక ఈ నగరంలోకి ఎన్ని ఆర్టీసీ బస్సులు సకాలంలో ఏర్పాటు చేస్తారో లేదో అనే విషయంపై వేచి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

అన్నమాచార్యలో మూడురోజుల జాతీయ వర్క్‌షాప్

విశాలాంధ్ర - రాజంపేట: బోయనపల్లి లోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సివిఈ విభాగం ఆధ్వ ర్యంలో మూడురోజుల పాటు అనగా ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జాతీయ వర్క్ షాప్ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో గురువారం రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ బికెసి గణేష్, సిఈఓ అండ్ ఫౌండర్ ఆఫ్ ప్రింట్ 3డి టెక్నాలజీస్, తిరుపతి వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఐఓటి, రోబో టిక్స్ ప్రోగ్రా మింగ్ మరియు డ్రోన్ టెక్నాలజీ మీద ప్రాథమిక అంశాలు గురించి, ఐఓటీ ద్వారా రోబోటి క్స్ ను కంట్రోల్ చేయుటకు కంప్యూటర్ ప్రోగ్రా మింగ్ ను విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, సివిఈ విభాగాధి పతి డాక్టర్ ఎం సుబ్బారావు, కార్యక్రమం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ పెంచలయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మినీ జాబ్‌మేళా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు శుక్రవారం మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో హెచ్‌డీఎఫ్‌సి, లైఫ్ ఇన్సూ రెన్స్, నవభారత్ ఫర్టిలైజర్స్ కంపెనీల ద్వారా ఉద్యోగ నియామకాలు జరుగు తా యని ఆయన తెలిపారు. వయసు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్స రాలలోపు ఉండాలని విద్యార్హతలు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ లేదా డిగ్రీ పాసై ఉండాలన్నారు. మంచి గౌరవ వేతనంతో ఉద్యోగ అవకాశాలు ఉన్నా యని నిరుద్యోగ యువకులు మేళాలో పాల్గొనాలని ఆయన సూచించారు.

ముగిసిన స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండ లం చెరుకూపల్లి గ్రామంలో ట్రిబుల్ కళాశాల వారు వారంరోజుల పాటు నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం గురువారం ముగిసింది. వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి వివిధ రకాల వాలంటీర్లు సేవలందిం చారు. ముఖ్యంగా గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచడం, వీధిలో బ్లీచింగ్ పౌడరు చల్లడం, అలాగే విద్య ఆవశ్యకత, పచ్చదనం-పరిశుభ్రత తదితర అంశాలపై వాలం టీర్లు గ్రామస్థులకు అవగాహన కల్పిం చారు. అలాగే చివరి రోజు గురువారం రోడ్డు భద్రత, మహిళా సాధికారత, ఆడపిల్లల చదువు అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి విశ్వనాథరెడ్డి ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.